


# నవభూమి

## నిజామాబాద్

అనుబంధం

9 మే,2025 శుక్రవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


# దివ్యాంగులకు వీల్ చైర్ల పంపిణీ



**కంఠేశ్వర్ -నవభూమి:** నగరంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్, నిజామాబాద్ ఆధ్వర్యంలో సెరిబ్రల్ పాలసీ దివ్యాంగులకు వీల్ చైర్లను పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లోక రమణ్ రెడ్డి, అధ్యక్షుడు, జిల్లా రెవెన్యూ ఉద్యోగుల సంఘం పాల్గొని మాట్లాడుతూ.. స్నేహ సొసైటీ మరియు రోటరీ క్లబ్ లాంటి సంస్థలు, కష్టాల్లో మరియు ఇబ్బందుల్లో ఉన్న వ్యక్తులను, దివ్యాంగులను గుర్తించి వారికి అవసరమైన సేవ చేయడం అభినందనీయం అన్నారు. దివ్యాంగుల పిల్లలకు సేవా భావంతో మరియు అంకితభావంతో, సేవలందిస్తున్న స్నేహ సొసైటీని ఆయన అభినందించారు. నడవడానికి కూడా ఒకరి తోడు అవసరం ఉన్న సెలెబ్రెల్ పాలసీ పిల్లలు సొంతంగా బయటికి కానీ, పాఠశాలకు కానీ వెళ్లడానికి అవసరమైన వీల్ చైర్లను పంపిణీ చేసిన రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్, నిజామాబాద్ వారికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. స్నేహ సొసైటీకి ఎలాంటి అవసరాలు ఉన్న తనను సంప్రదించితే వారికి తన సహకారాన్ని అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పద్మ శ్రీనివాస్ అధ్యక్షుడు రోటరీ క్లబ్ జేమ్స్ నిజామాబాద్ మాట్లాడుతూ.. తాను స్నేహ సొసైటీ సహకారంతో వీల్ చైర్లు అవసరం ఉన్న దివ్యాంగులను గుర్తించి వారికి ఈరోజు వీల్ చైర్లను అందించడం జరిగిందని తెలిపారు. సెలెబ్రెల్ పాల్సి వైకల్యంతో బాధపడుతున్న 8 మంది పాఠశాలల్లో చదువుకునే దివ్యాంగులకు, వీల్ చైర్ లను పంపిణీ చేయడం జరిగింది. రాబోయే రోజుల్లో రోటరీ క్లబ్ ద్వారా స్నేహ సొసైటీలో చదువుకునే దివ్యాంగులకు, సహాయ పరికరాలు అందిస్తామని తెలిపారు. అనంతరం ఎనిమిది మంది సెరెబ్రల్ పాల్సి, దివ్యాంగులకు ముఖ్య అతిథి చేతుల మీదుగా వీల్ చైర్లను అందించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సోసైటీ కార్యదర్శి, ఎస్ సిద్దయ్య, రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్,నిజామాబాద్ కార్యదర్శి, గౌరీ శంకర్ స్నేహ సొసైటీ ప్రిన్సిపాల్ జ్యోతి, రోటరీ క్లబ్ జేమ్స్ వ్యవస్థాపకుడు రంజిత్ సింగ్ చౌహన్, రొటేరియన్ చంద్రశేఖర్, దివ్యాంగులు వారి తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పంట మార్పిడీతో అధిక దిగుబడులు సాధించవచ్చు



**కోటగిరి -నవభూమి:** పంట మార్పిడీ పాటించడం ద్వారా నేల సారాన్ని మెరుగుపరచడంతో పాటు పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందని దింతో అధిక దిగుబడులు సాధించవచ్చుఅని ప్రాంతీయ వరి పరిశోధన స్థానం రుద్రూర్ శాస్త్రవేత్త డాక్టర్ రమ్య రాథోడ్, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ శాస్త్రవేత్త ఆర్ జయ ప్రకాష్ అన్నారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా గురువారం నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు శాస్త్రవేత్తలు మాట్లాడుతూ భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలన్నారు. పంటకు మోతాదుకు మించి ఎరువులు వాడవద్దని సూచించారు. రసాయన ఎరువులను తగ్గించి సేంద్రియ ఎరువులను వాడాలన్నారు. పంటలకు పురుగు మందులు సైతం అవసరం మేరకే వాడాలన్నారు. విత్తనాలు ఎరువులు పురుగు మందులు కొనుగోలు చేసినప్పుడు దుకాణంలో ఖచ్చితంగా రసీదు తీసుకోవాలన్నారు. పంట మార్పిడీలో భాగంగా రైతులు పప్పు దినుసులు, నూనె గింజల పంట సాగుపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోటగిరి మండల వ్యవసాయ అధికారి రాజు, కోటగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు, వైస్ చైర్మన్ అనిల్ కులకర్ణి, మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్, ఏఈవోలు ఆస్మా బేగం,గౌస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి






# సుల్తానకు శ్రీకాంతా చారీ మెమోరియల్ అవార్డు



## హాట్సాఫ్ సింధూర్.. పహల్గాం మృతులకు నివాళులర్పించిన ఈజీఎస్ కూలీలు



**ఎల్లారెడ్డి -నవభూమి:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతిచర్యగా భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ కు మద్దతు పలుకుతూ హాట్సాఫ్ సింధూర్ అంటూ ఉపాధి హామీ కూలీలు తమ హర్షాన్ని ప్రకటించారు. ఎల్లారెడ్డి మండలం భిక్కనూరు గ్రామంలో పనికి వచ్చిన ఉపాధి హామీ కూలీలు పహల్గాం దాడిలో మరణించిన భారతీయుల మృతికి గురువారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమాయకులైన యాత్రికులపై పాకిస్తాన్ ఉగ్రమూకలు దాడి చేయడం సిగ్గుచేటన్నారు. దీనికి ప్రతీకార చర్యగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ పట్ల వారు హర్షం ప్రకటించారు. ఆపరేషన్ సింధూర్ కోట్లాది భారతీయులను ఆనందంలో ముంచివేసిందన్నారు. భారత్ జోలికి వస్తే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గోనె శ్రీకాంత్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ భాగయ్య, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటిన బోధన్ మున్సిపల్ జవాన్.. రోడ్డుపై దొరికిన రూ.లక్ష విలువైన సెల్ ఫోన్ అప్పగింత



**శక్కర్ నగర్ -నవభూమి:** బోధన్ పట్టణంలోని రోడ్డుపై గురువారం సుమారు రూ.లక్ష విలువైన ఐఫోన్ మున్సిపల్ జవాన్‌కు దొరికింది. కాగా ఆ జవాన్ ఆ ఫోన్‌ను యజమానికి అప్పగించి తన నిజాయితీని చాటాడు. బోధన్ మున్సిపాలిటీలో జవాన్ గా విధులు నిర్వహిస్తున్న గాబ్రియల్ గురువారం విధుల్లో భాగంగా రోడ్డుపై వెళ్తుండగా ఫోన్ కనిపించింది. దీన్ని తీసుకున్న గాబ్రియల్ కొంతసేపు అక్కడే వేచి చూశాడు. కొంతసేపు వెయిట్ చేసినా ఎవరూ రాకపోవడంతో ఫోన్‌ను తీసుకొని పోలీస్ స్టేషన్‌కు వెళ్లి పోలీసులకు ఫోన్ అందజేశాడు. దీంతో పోలీసులు సదరు ఫోన్ యజమాని స్నేహిత్ ను పోలీస్ స్టేషన్ కు పిలిపించి అతడికి అప్పగించారు. తనకు దొరికిన ఫోన్‌ను అప్పగించినందుకు బోధన్ పట్టణ సీఐ వెంకటనారాయణతో పాటు పలువురవు మున్సిపల్ జవాన్ గాబ్రియల్‌ను పలువురు అభినందించారు.

## ఆదర్శలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**జక్రాన్ పల్లి -నవభూమి:** తెలంగాణ ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాల జక్రాన్ పల్లి లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేయబడిందని ప్రిన్సిపాల్ కె. సుధారాణి తెలియచేయడం జరిగింది. ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవడానికి 05 మే 2025 నుండి 20 మే 2025 వరకు అందుబాటులో ఉంటుంది. ఎంపికైన విద్యార్థుల జాబితా 26 మే 2025న సంస్థ నోటీసు బోర్డులో ప్రదర్శించబడుతుందని తెలిపారు. సర్టిఫికెట్ల ధృవీకరణ మరియు ప్రవేశ ప్రక్రియ పూర్తి చేయడం 27 నుండి 31 మే 2025 వరకు పూర్తవుతుంది. సీట్ల కేటాయింపు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో మెరిట్ మరియు రాష్ట్ర ప్రభుత్వ రిజర్వేషన్ నిబంధనల ఆధారంగా ఉంటుందని చెప్పారు. ఎంపికైన విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో ఉచిత విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోట్‌బుక్‌లు, %జూాాజజు/చీజుజు% కోచింగ్, కెరీర్ కౌన్సెలింగ్, బాలికలకు హాస్టల్ సౌకర్యం, మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ మరియు కుట్టు అల్లికలు వృత్తిపరమైన కోర్సులు, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు కూడా లభిస్తాయి అని ప్రిన్సిపాల్ కె సుధారాణి తెలియజేయడం జరిగింది.

### భూ సమస్యల
# పరిష్కారానికే భూ భారతి




**రాయపోల్ -నవభూమి:** అత్యంత ప్రతిష్టాత్మకంగా రైతులకు, పట్టేదారులకు మేలు జరిగే విధంగా జిల్లా స్థాయిలోనే భూ సమస్యలు పరిష్కరించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకురావడం జరిగిందని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అన్నారు. బుదవారం రాయపోల్ మండలం ఆరేపల్లి రైతు వేదికలో నిర్వహించిన భూ భారతి చట్టం గూర్చి అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులకి భూ భారతి చట్టంలో చక్కటి పరిష్కారం జరుగుతుందన్నారు. ఈ చట్టం పైన గ్రామాల్లో రైతులకు పూర్తి అవగాహన కల్పించాలనీ తెలిపారు. కొన్న భూమిని రిజిస్ట్రేషన్ చేసుకొని వారికి ఇప్పుడు కబ్జాలో ఉన్న భూములు వారి పేరు మీదకు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఆస్కారం ఈ చట్టంలో ఉందన్నారు. కార్యాలయానికి వచ్చిన రైతులకి ఓపికతో సమాధానం చెప్పాలన్నారు. ప్రజలకు అధికారులు అందుబాటులో ఉంటున్నారు. ఇంక చిత్త శుద్ధితో పనిచేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఒక సంవత్సరం పాటు భూ సమస్యలు, రైతులు పట్టెదార్లు ఎదుర్కున్న విషయాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మేధావులు, ప్రజలు, ఇతలరులందరితో చర్చించి సలహాలు, సూచనలు స్వీకరించి 4 జనవరి 2025 గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి, 14 ఏప్రిల్ 2025 న భూ భారతి చట్టం అమలులోకి తెచ్చిందన్నారు. సాదా బైనమాకి సంబంధించి తెల్ల కాగితం మీద కొనుగోలు చేసిన 2014 అంటే రాష్ట్రం ఏర్పడే కంటే ముందు ఒకవేళ అప్పుడు తెల్ల కాగితం మీద కొనుగోలు చేసి ఉండి సన్న, చిన్నకారు రైతులు 12 అక్టోబర్ 2020 నుంచి 10 నవంబర్ 2020 మధ్యలో ఆర్జీ పెట్టుకొని గత 12 సంవత్సరాలు కాస్తులో ఉన్నట్లయితే జిల్లా వ్యాప్తంగా సుమారు 44 వేల దరఖాస్తులు ఉన్నాయని తప్పకుండా వాటి మీద కూడా అర్హులు అందరికీ కూడా ప్రాసెస్ చేసి వారందరికీ ఆ భూమి పైన హక్కులు కల్పియాలని కూడా భూభారతి చట్టంలో ఉందన్నారు. ఎస్సీ ఎస్టీ అసైన్డ్ భూమిపై హక్కులు కల్గిన వారు, మోకా మీద లేకుండా కొంత మంది అమ్ముకున్న వారు1977 యాక్ట్ ప్రకారం అసైన్డ్ అమ్మడానికి వీలులేదని, రెగ్యులరైజేషన్ చేసే ఆప్షన్ ఉందన్నారు. అనర్హుల చేతికి వెళితే వారి నుంచి ప్రభుత్వం భూమిని తీసుకుని అర్హులైన వారికి అందివ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ భూములు, ఎండోమెంట్, ఇతరత్రా భూములు ఎవరైనా కబ్జా చేసి ఉంటే వారికి నోటీస్ ఫీల్డ్ వెరిఫై చేసి నిజనిర్ధారణ జరిపి నిర్ణిత కాల వ్యవధిలో ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. వారసత్వ భూములు కుటుంబాలలో కలహాలు జరుగుతాయని అందరి వారసులను నోటిస్ ఇచ్చి పిలిపించి మ్యుటేషన్ పద్ధతిలో నెల రోజులలో పరిష్కారం చేస్తామన్నారు. సర్వే నంబర్ రీ సర్వే చెయ్యడానికి సర్వే నంబర్లు ఉన్న భూ యజమానులు అందరిని పిలిపించి అందరూ అమోదం తెలిపి రీ సర్వే నంబర్ ఇవ్వడం జరుగుతుందన్నారు. 8 వేల సర్వే, 10 వేల గ్రామ స్థాయిలో పోస్టులు భర్తీ చేసి రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసి ప్రజలకి పారదర్శకంగా జిల్లా స్థాయిలో అన్ని సమస్యలు పరిష్కారం జరగాలని ఈ చట్టం ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చంద్రకళ, మండల ప్రత్యేక అధికారి బాబు నాయక్, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో బాలయ్య, ఏవో నరేష్, ఎంపీఓ శ్రీనివాస్, ఏఈవోలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానకు శ్రీకాంతా చారీ మెమోరియల్ అవార్డు

**రాయపోల్ -నవభూమి:** తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ముఖ్య భూమిక పోషించి పోరాడిన ఉద్యమకారులకు, వివిధ రంగాలలో ప్రజలకు నిస్వార్థంగా సేవలందించిన సామాజిక కార్యకర్తలకు శ్రీకాంతా చారీ మెమోరియల్ అవార్డులు అందజేయడం జరిగిందని ఎమ్మెల్సీ మధుసూదన చారి, శ్రీకాంత్ చారి మాతృమూర్తి శంకరమ్మ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మదన్మోహన్, ఓయూ జేఏసీ చైర్మన్ దరువు అంజన్న అన్నారు. బుధవారం పెద్దబావి మల్లారెడ్డి ఫంక్షన్ హాల్, బడంగ్ పేట్, బాలాపూర్ హైదరాబాద్ లో శ్రీకాంత్ చారి మెమోరియల్ అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ విముక్తి గురించి చేసిన పోరాట పటిమను గుర్తించి ఎంతో మంది ఉద్యమకారులు ఎన్నో త్యాగాలు చేశారని వారి త్యాగాలు వెలకట్టలేమని భావించి తెలంగాణ మలిదశ ఉద్యమంలో అసువులు బాసిన తొలి అమరవీరుడు శ్రీకాంత్ చారి మెమోరియల్ అవార్డును తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో నింగి నేల మేము సైతం సంస్థ వారు తెలంగాణ ఉద్యమకారులకు, వివిధ రంగాలలో సేవలు అదించిన సామాజిక ఉద్యమకారులకు అందజేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించి 11 సంవత్సరాలు గడిచిన అమరవీరులకు, నిజమైన ఉద్యమకారులకు గుర్తింపు లేదన్నారు. త్యాగాల పునాదుల మీద ఏర్పడిన రాష్ట్రంలో ఎంతో మంది నాయకులు అధికారంలోకి వచ్చి పదవులు అనుభవిస్తున్నారు. శ్రీకాంతాచారి మాతృమూర్తి శంకరమ్మకు ఎన్నో హామీలను ఇచ్చి తీవ్ర అన్యాయం చేశారన్నారు. అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా ఎస్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ కు శ్రీకాంతాచారి మెమోరియల్ అవార్డును అందజేశారు. అనంతరం సుల్తాన ఉమర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు వివిధ రంగాలలో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న సామాజిక కార్యకర్తలకు నింగి నేల మేము సైతం సంస్థ వారు అందజేసిన శ్రీకాంత్ చారి మెమోరియల్ అవార్డు మరింత బాధ్యతను పెంచిందన్నారు. ఈ అవార్డును అందజేసిన నింగి నేల మేము సైతం సంస్థ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నింగి నేల మేము సైతం ప్రతినిధులు కుందరం గణేష్ చారి, కృష్ణమ చారి, విష్ణుకిశోర్, వెంకట చారి, కానిస్టేబుల్ శ్రీనివాస్, కళాకారులు బాలు, హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.



## మండల టాపర్‌ను అభినందించిన ఎమ్మెల్యే



**కమ్మర్ పల్లి-నవభూమి:** పదవ తరగతి వార్షిక ఫలితాల్లో 589 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచిన నందగిరి వర్షిత్ ను రాష్ట్ర మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అభినందించారు. మండలంలోని ఉప్లూర్ లో బుధవారం అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించిన ఆయనకు స్థానిక బిఆర్ఎస్ నాయకులు పదవ తరగతి ఫలితాల్లో మండల టాపర్ గా నిలిచిన వర్షిత్ ను పరిచయం చేశారు. గ్రామానికి చెందిన విద్యార్థి 589 మార్కులతో మండల టాపర్ గా, రాష్ట్ర స్థాయి మార్కులు సాధించడం పట్ల వర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి వర్షిత్ ను శాలువాతో సత్కరించి అభినందించారు. భవిష్యత్తులో బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సందర్భంగా ఆకాంక్షించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్, విద్యార్థి వర్షిత్ తండ్రి నందగిరి వెంకటేష్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దళిత రత్న అవార్డులను పంపిణీ చేసిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్



**కామారెడ్డి -నవభూమి:** రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం దళిత రత్న అవార్డుల పంపిణీ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, ఎస్సి విభాగం రాష్ట్ర అధ్యక్షులు నాగరి ప్రీతమ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఇచ్చే దళితరత్న అవార్డులు రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల దళిత నాయకులకు వారు చేసిన విశిష్ట సేవలను గుర్తించి దళితరత్న అవార్డుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లాలో దళితుల పట్ల చేస్తున్న సేవ, అంకిత భావాన్ని గుర్తించి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మద్దెల బాగయ్య కు దళితరత్న అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మద్దెల బాగయ్య మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ చేతుల మీదుగా దళిత రత్న అవార్డు అందుకోవడం చాలా గర్వంగా ఉందన్నారు. ఈ సందర్భం జీవితంలో మరువలేని చాలా సంతోషమైన జ్ఞాపకం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతమ్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

## డిస్ట్రిక్ కౌన్సిల్ మెంబర్ ఎంపిక ..



**నిజాంసాగర్:-నవభూమి:** బిజెపి డిస్టిక్ కౌన్సిల్ మెంబర్ గా మండలంలోని ఆరేడు గ్రామానికి చెందిన నాయకుడు బోయిని సాయిలు ను జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు నియమించారు. ఈ సందర్భంగా బోయిన సాయిలు మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో జిల్లాస్థాయి బాధ్యతను ఇచ్చినందుకు జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు, మాజీ అధ్యక్షురాలు అరుణతార, మాజీ పార్లమెంట్ సభ్యులు బి బి పాటిల్ కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తానని ఆయన తెలిపారు.గతంలో బోయిని సాయిలు నిజాంసాగర్ బిజెపి మండల అధ్యక్షునిగా పనిచేశారు.

### అవి సాధారణ మరణాలు కావు..

# ప్రభుత్వ హత్యలే..



**సిద్దిపేట -నవభూమి:** బీఆర్ఎస్ ముఖ్య నేత మాజీ మంత్రి హరీష్ రావు సోమవారం సిద్ధిపేట మార్కెట్ యార్డ్‌లో పర్యటించారు. తడిచిన దాన్యాన్ని పరిశీలించారు. అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ, తడిచిన ధాన్యం వెంటనే కొనాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అకాల వర్షాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వారం, పది రోజుల నుంచి కొనుగోలు ప్రక్రియ జరగడం లేదని విమర్శించారు.ఐదుగురు రైతులు మృతి..మార్కెట్లో వంద లారీలు ధాన్యం తడిసిపోయి ఉన్నాయని, వడ్ల కుప్పల మీదనే రైతులు ప్రాణాలు వదులుతున్నారని హరీష్ రావు అన్నారు. ఇప్పటికే ఐదుగురు రైతులు ధాన్యపు కుప్పల మీదనే ప్రాణాలు వదిలారన్నారు. ఇవి సాధారణ మరణాలు కావని, ప్రభుత్వ హత్యలేనని ఆరోపించారు. అందాల పోటీల మీద ఉన్న శ్రద్ధ ఈ ప్రభుత్వానికి రైతుల మీద లేదని విమర్శించారు. అందాల పోటీలపై సీఎం రివ్యూల మీద రివ్యూలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అందాల పోటీలు అన్నం పెడతాయా అని ప్రశ్నించారు. ధాన్యం ఐదు కిలోల తరుగు తీస్తున్నారని.. దీనిపై యాక్షన్ ఏదని అన్నారు. తాలు, తరుగు పేరిట కోతలు పెడుతున్నారని.. ప్రభుత్వం నుంచి రైతులకు ధైర్యం చెప్పే మాటలు రావడం లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి దేవుళ్ళ మీద ఒట్టు పెట్టి మాట తప్పిన ఫలితమేమో ఈ అకాల నష్టం అనిపిస్తుందన్నారు. సీఎం మాట తప్పడం వల్లే ప్రకృతి పగ పట్టినట్లు కనిపిస్తోందన్నారు.భూమి కోసం, భుక్తి కోసం పోరాటాలు చేసిన ఆదివాసీల జిల్లా ఇది..రైతుల బాధలు పట్టించుకోండి...దేశంలో అత్యధిక పంట పండిందని గొప్పలు చెప్పడం కాదని.. రైతుల బాధలు పట్టించుకోవాలని హరీష్ రావు ప్రభుత్వాన్ని కోరారు. పండిన పంటను కొనక రైతులను తిప్పలు పెడుతున్నారని.. అయితే డిల్లీకి.. లేకుంటే అందాల పోటీల రివ్యూలు... అందాల పోటీల మీద ఉన్న శ్రద్ధ.. రైతుల మీద లేకుండా పోయిందన్నారు. అకాల ఈదురు గాలులు, వర్షాలకు మామిడి కాయ లేకుండా మొత్తం రాలి పోయిందని అన్నారు. పత్తి రైతుల్ని కూడా ప్రభుత్వం ముంచిందని, పత్తి రైతులకు 20 శాతం మాత్రమే ఏంఎస్పికి తీసుకున్నారని.. మిగతా 80 శాతం బ్రోకర్లు, ప్రైవేటు మిల్లర్ల పాలు చేశారని విమర్శించారు. దాదాపు మూడు వేల కోట్ల నష్టం రైతులకు జరిగిందన్నారు.సీబీఐ విచారణ జరపాలి...పత్తి రైతులకు జరిగిన అన్యాయంపై సీబీఐ చేత విచారణ జరపాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. 48 గంటల్లో వడ్ల పైసలు ఇస్తున్నామని చెబుతున్న మంత్రి నిరూపిస్తారా అని సవాల్ చేశారు. పది రోజులలోపు పైసలు రాడమే లేదన్నారు. బోనస్ అని గొప్పగా చెప్పి, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆరోపించారు. రైతు బంధు, రైతు బీమా ఆగిపోయిందని.. తక్షణమే రైతు బంధు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దేవుడు, చర్చి, దర్గా మీద సీఎంకు నమ్మకం ఉంటే రుణ మాఫీ డబ్బులు వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ ప్రభుత్వానికి పరిపాలన సరిగా చేయడంలేదని, పాలన గాలిలో దీపంలా మారిందన్నారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 20 వేల ఇన్పుట్ సబ్సిడీ అందించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

### కాంగ్రెస్ 420 దుర్మార్గపు హామీలతో

# మోసం చేసింది:హరీష్‌రావు విసుర్లు

**సిద్దిపేట -నవభూమి:** బీఆర్ఎస్ ఎప్పుడూ ప్రజల పక్షమేనని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తెలిపారు. ఇవాళ(శుక్రవారం) సిద్దిపేట పట్టణం రంగాధంపల్లి అమరవీరుల స్థూపం వద్ద చలో వరంగల్ సభకు వెళ్లే విద్యార్థి, యువత పాదయాత్రను హరీష్‌రావు ప్రారంభించారు. ముందుగా పహల్గామ్ ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించిన అనంతరం పాదయాత్ర ప్రారంభించారు. వెయ్యి మంది విద్యార్థి, యువతతో కలిసి హరీష్‌రావు పాదయాత్ర మొదలుపెట్టారు. జోహార్ తెలంగాణ అమరవీరులకు అని నినాదాలు చేశారు. ఈ రోజు మన సిద్దిపేట నుంచి పాదయాత్రలో బయలుదేరినటువంటి విద్యార్థి యువ మిత్రులకు, ఉద్యమకారులకు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరికీ శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నానని హరీష్‌రావు అన్నారు.రేవంత్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది...అమరవీరుల స్థూపం నుంచి వరంగల్ సభ వరకు ఈ పాదయాత్ర కొనసాగనుంది. ఈ సందర్భంగా ఏబీఎన్‌తో హరీష్‌రావు మాట్లాడారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి సంక్షేమాల్లో దేశానికి ఆదర్శంగా నిలిచామని ఉద్ఘాటించారు. ఏడాదిన్నరగా ప్రతిపక్ష పాత్రలో ప్రజలతోనే ఉన్నామని చెప్పారు. 25 ఏళ్ల బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సభ సందర్భంగా కదం కదం తొక్కుతూ వరంగల్లు సభకు యువత పాదయాత్ర ప్రారంభించిందని అన్నారు. పురిటిగడ్డ సిద్దిపేటలో 25 మీటర్ల గులాబీ జెండా ప్రదర్శన చేశామని తెలిపారు. బీఆర్ఎస్ రజతోత్సవం తెలంగాణ ప్రజల విజయోత్సవమని అభివర్ణించారు. కాంగ్రెస్ 420 దుర్మార్గపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. నాడు లంకలో రావణుడి అరాచకాలను అరికట్టడానికి రామదండు కదిలిందని చెప్పారు. నేడు మన రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఎదిరించడానికి ఈ గులాబీ దండు కదిలిందని అన్నారు. రేవంత్ పాలనను అంతమొందించడానికి ఈ పాదయాత్ర తమకు విజయయాత్రగా మారనుందని తెలిపారు. కాంగ్రెస్ పాలన ప్రజాకంటక పాలనగా మారిందని విమర్శించారు. రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని హరీష్‌రావు ఆరోపణలు చేశారు.తెలంగాణ ఉద్యమానికి సిద్దిపేటకు అవినావభావ సంబంధం...44 డిగ్రీల ఎండను కూడా లెక్క చేయకుండా 1500 మంది 27వ తేదీన వరంగల్‌లో జరుగబోయే పార్టీ రజతోత్సవ సభ కోసం స్వచ్ఛందంగా తరలివచ్చినందుకు హరీష్‌రావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి సిద్దిపేటకు అవినావభావ సంబంధం ఉందని ఉద్ఘాటించారు. ఆనాటి కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకైనా, 2001లో బీఆర్ఎస్ పార్టీ ప్రారంభించిన సందర్భమైన సిద్దిపేటకు పేగు బంధం ఉందని గుర్తుచేశారు. మూడు రోజులపాటు 70 కిలోమీటర్లు పాదయాత్ర చేసి గులాబీ దండు రజతోత్సవ సభను విజయవంతం చేయడానికి కదిలిందని హరీష్‌రావు అన్నారు.కాంగ్రెస్ అరాచకాలను వివరించాలి...ఈ పాదయాత్ర విజయవంతం చేయడానికి అందరూ క్రమశిక్షణతో ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా నడవాలని హరీష్‌రావు సూచించారు. ఎవరికి చిన్న ప్రమాదం, గాయమైనా తన గుండె బాధపడుతుందని.. కాబట్టి అందరూ జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు. పాదయాత్రలో ప్రజలకు కాంగ్రెస్ చేస్తున్న అరాచకాలను వివరించాలని పిలుపునిచ్చారు. ప్రతిరోజు మధ్యాహ్నం, రాత్రి భోజన సమయంలో మిమ్మల్ని కలుసుకుంటానని అన్నారు. గ్రామాలు, మండలాలు, పట్నాల వారీగా టీములు క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. మీకు అన్ని వసతులను ఏర్పాటు చేస్తామని అన్నారు. కంటికి రెప్పలా చూసుకునేందుకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మిమ్మల్ని పర్యవేక్షిస్తారని హరీష్‌రావు తెలిపారు.



# ఘనంగా హెన్రి డునంట్ జయంతి వేడుకలు

**కంఠేశ్వర్ -నవభూమి:** ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం అలాగే ప్రపంచ తలసీమియా దినోత్సవం పురస్కరించుకొని నిజామాబాదు జిల్లా రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ భవనంలో గురువారం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ బుస్స ఆంజనేయులు హెన్రి డునంట్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం మరియు తల సేమియా దినోత్సవం సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. అందరూ సమిష్టిగా సమైక్యతతో రెడ్ క్రాస్ సంస్థతో కలిసి నడవాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా స్వచ్ఛంద సంస్థలు కలిసి నడిస్తే పూర్తి సహకారం అందిస్తామన్నారు. ఇందుకు రెడ్ క్రాస్ సంస్థ ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరింత సేవలు పెరగాలన్న నగర ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు మానసవాదులు ముందుకు వచ్చి అండగా నిలవాలన్నారు. ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంస్థ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట రాజశేఖర్ 84 వ సారి అలాగే రెడ్ క్రాస్ మెడికల్ ఆఫీసర్ డా అశ్విన్ కుమార్ రెడ్డి ,రామకృష్ణ రక్తదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. అలాగే నిన్న బుధవారం బాల్ భవన్ లో జరిగిన వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల్లో గెలుపొందిన పిల్లలకు బహుమతులను అందచేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్ ,జిల్లా కోశాధికారి కరిపే రవీందర్, నిజామాబాదు డివిజన్ చైర్మన్ డాక్టర్ శ్రీశైలం, వైస్ చైర్మన్ మురళి కృష్ణ ,జూనియర్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ డాక్టర్ అబ్బాపూర్ రవీందర్, యూత్ కోఆర్డినేటర్ మాణిక్యాల శ్రీనివాస్ ,ఎంసి మెంబర్లు శ్రీనివాస్ ,సోలమన్ ,బాబా శ్రీనివాస్, వెంకటేశ్వర్లు , డా రాజేష్ ,బొద్దుల రామకృష్ణ ,బాల్ భవన్ సూపెరిండెంటెంట్ ప్రభాకర్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి..



**బెజ్జంకి-నవభూమి:** ఆకాల వర్షాల దృష్ట్యా కొనుగోలు పూర్తయిన వరిధాన్యాన్ని వెంటవెంటనే మిల్లులకు తరలించాలని డీఆర్డీఓ జయదేవ్ ఆర్యా నిర్వాహకులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఏఎంసీ యందు ఏర్పాటుచేసిన ఐకేపీ వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీఆర్డీఓ జయదేవ్ ఆర్యా సందర్శించి ఆకాల వర్షానికి తడిసిన వరిధాన్యాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీఎం నర్సయ్య, రైతులు ఉన్నారు.

# గాయకుడు బుర్ర సతీశ్ కు గద్దర్ ఐకాన్ అవార్డు..

**బెజ్జంకి-నవభూమి:** మండల పరిధిలోని గుండారం గ్రామానికి చెందిన కవి, గాయకుడు బుర్ర సతీశ్ గద్దర్ ఐకాన్ అవార్డ్ అందుకున్నారు. శనివారం హైదారాబాద్ పట్టణంలోని బిర్లా ప్లానిటోరీయంలో సాయి అలేఖ్య సాంస్కృతిక సంఘ్ సేవ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన గద్దర్ ఐకాన్ అవార్డుల ప్రధానోత్సవంలో శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ బుర్ర సతీశ్ కు అవార్డు అందజేశారు. గద్దర్ ఐకాన్ అవార్డ్ గ్రహీత బుర్ర సతీశ్ కు ఆదివారం గ్రామస్తులు అభినందనలు తెలిపారు.



# పశువులపై లైంగికదాడి..



**బెజ్జంక-నవభూమి:** పశువులపై గుర్తుతెలియని వ్యక్తులు లైంగికదాడికి పాల్పడిన ఘటన మండల పరిధిలోని నర్సింహుల పల్లి గ్రామంలో శనివారం అలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల ప్రకారం.. నర్సింహుల పల్లి గ్రామానికి చెందిన జంగపల్లి శ్రావణ్ తన ఆవును ఏప్రిల్ 28న సాయంత్రం వ్యవసాయ పోలం వద్ద కట్టేసి ఇంటికి వచ్చాడు. మరుసటి రోజు ఉదయం యథావిధిగా వ్యవసాయ పోలం వద్దకు పాలు పితకడానికి వెళ్లి ఆవును పరిశీలించగా.. లైంగికదాడికి గురైనట్టు గ్రహించాడు. మరికొద్ది దూరంలో జెట్టి శ్రీకాంత్ గేదె లైంగికదాడికి గురైనట్టు అనవాళ్లను కనిపెట్టారు. పశువులపై లైంగికదాడికి పాల్పడిన గుర్తుతెలియని వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఏఎస్ఐ శంకర్ రావు తెలిపారు.

# బుచ్చిబాబును అభినందించిన ఎస్ఐ హారిక..



**శామీర్ పేట-నవభూమి:** శనివారం మండల కేంద్రం శామీర్ పేటలోని ఎస్బిఐ ఏటీఎంలో డబ్బులు డ్రా చేయడానికి వెళ్లిన వల్లపు బుచ్చిబాబుకు తనకంటే ముందు ఎవరో ఏటీఎంలో డ్రా చేసిన రూ.10వేల నగదు ఉండడంతో ఆ డబ్బులు తీసుకొని శామీర్ పేట పోలీస్ స్టేషన్ లో అందజేశారు. శామీర్ పేట పోలీసులు ఎస్బిఐ బ్యాంకుకు వచ్చి డ్రా అయిన డబ్బులు ఎవరివని విచారించారు. మండల పరిధిలోని గ్రామానికి చెందిన మహ్మద్ నజీర్ అని బ్యాంకు సిబ్బంది తెలిపారు. వెంటనే ఎస్ఐ హారిక బాధిత వ్యక్తికి డబ్బులు అందజేశారు. ఈ నేపథ్యంలో బుచ్చిబాబును శామీర్ పేట పోలీసులు అభినందించారు.

# న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి: ఆర్టీసీ జేఏసీ




**దుబ్బాక-నవభూమి:** ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఆర్టీసీ జేఏసీ చైర్మన్ కే.మహేందర్ రెడ్డి కోరారు. ఈనెల 7 నుంచి చేపట్టబోవు సమ్మెకు సంబంధించిన వాల్ పోస్టర్లను శనివారం దుబ్బాక పట్టణంలోని బస్సు డిపో ఎదుట ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని, పలు డిమాండ్లను ఇదివరకే ఆర్టీసీ అధికారులకు, రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రాలు అందించడం జరిగినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. ఈనెల 7 నుంచి చేపట్టబోవు సమ్మెను ఆర్టీసీ కార్మికులు జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. జేఏసీ వైస్ చైర్మన్ కే.రమేష్,కన్వీనర్ ఆర్.కనకయ్య,కమిటీ సభ్యులు,కార్మికులు ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**రాయపోల్ -నవభూమి:** రాయపోల్ మండలం కేంద్రానికి చెందిన బీఆర్ఎస్వి మాదాసు మురళి గౌడ్ వివాహం మనోహరాబాద్ లో బుధవారం జరగగా, ఈ వివాహ వేడుకకు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి మోహన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లింగయ్య పల్లి యాదగిరి, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర యువజన విభాగం నాయకులు రాజిరెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ గల్వ మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తుగారి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచులు సింగరబోయిన స్వామి, సర్వుగారి యాదవ రెడ్డి, ఇప్ప దయాకర్,గల్వ దయాకర్ రెడ్డి,చింతకింది మంజూరు, నవీన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, స్వామి, రాజు, రమేష్ గౌడ్, కరుణాకర్ తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.


# శ్రీకాంత చారి మెమోరియల్ అవార్డులు పొందిన ఉద్యమకారులు

**రాయపోల్ -నవభూమి:** మలిదశ తెలంగాణ ఉద్యమంలో అమరుడు శ్రీకాంత చారి మెమోరియల్ అవార్డులను రాయపోల్ మండలాలకు చెందిన అప్పటి తెలంగాణ ఉద్యమకారులు అవార్డులకు ఎంపికయ్యారు. బుధవారం బడంగ్ పేట్, బాలాపూర్ హైదరాబాద్ లో నింగి నేల మేము సైతం సంస్థ వారు రాయపోల్ మండలం తిమ్మక్ పల్లి గ్రామానికి చెందిన ఇప్ప దయాకర్, రాయపోల్ మండల కేంద్రానికి చెందిన తుడుం స్వామి, దౌల్తాబాద్ మండలం తిరుమలపూర్ గ్రామానికి చెందిన మండల జేఏసీ కన్వీనర్ ఉద్యమకారుడు సరవుగారి యాదవ రెడ్డిలతో పాటు పలు గ్రామాలకు చెందిన ఉద్యమకారులకు శ్రీకాంతాచారి మెమోరియల్ అవార్డులను ప్రముఖ కళాకారుడు ఓయూ జెఏసి చైర్మన్ దరువు అంజన్న, ట్రస్ట్ మెమోరియల్ సభ్యులతో కలిసి అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మలి దశ ఉద్యమంలో శ్రీకాంత్ చారి అమరుని స్ఫూర్తితో ముందుకు సాగుతూ తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తిన ఎగిసిపడేలా ఎంతోమంది ఉద్యమకారులు తెలంగాణ స్వరాష్ట్రం కోసం పోరాటం చేయడం జరిగిందన్నారు. శ్రీకాంత్ చారి త్యాగం వేల కట్టలేనిదని వారు పేర్కొన్నారు. సీమాంధ్ర పాలకులను ఎదిరించి తెలంగాణ సాధించుకున్న విషయాన్ని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నింగి నేల మేము సైతం సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






# ఎస్సెస్సీ ఫలితాల్లో లోటస్ ల్యాప్ ప్రభంజనం




## పదవ తరగతి ఫలితాల్లో స్టేట్ మూడో ర్యాంకు సాధించిన లోటస్ ల్యాబ్ పబ్లిక్ స్కూల్ సరూర్ నగర్ విద్యార్థిని

**సరూర్‌నగర్–నవభూమిప్రతినిధి:** 25 ఏళ్ల క్రితం స్థాపించిన లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్, సరూర్‌నగర్ బ్రాంచ్ గత కొన్నేళ్లుగా ఎస్ఎస్‌సి 25 బ్యాచ్‌లలు వేలాదిమంది విద్యార్థులను మంచి మార్కులతో ఉత్తీర్ణత పొందారు. ఆ విద్యార్థులు ప్రపంచ దేశాలలో ఉన్నతమైన స్థాయిలో ఉన్నందుకు గర్వపడుతూ 2024- 25 సంవత్సరంకుగాను 10వ తరగతిలో కుమారి శ్రీజా రెడ్డి 594 మార్కులతో తెలంగాణ రాష్ట్రంలో మూడవ స్థానంలో నిలిచింది అదే క్రమంలో మరికొంతమంది ఉత్తమమైన మార్కులు సాధించి ఉన్నారు. అతి ఉత్తమమైన ప్రమాణాలతో విద్యార్థులలో చిన్ననాటి నుండి ప్రాక్టికల్ నాలెడ్జ్ విద్యా విధానానికి నాంది పలికి ఎన్నో పాఠశాలలకు ప్రామాణికంగా నిలిచారు. చదువుతోపాటుగా పిల్లలకు కరాటే యోగ డాన్స్ స్పోర్ట్స్ సంగీతం విద్యార్థులకు నేర్పించడం జరుగుతున్నది. ఈ సంవత్సరం ప్రత్యేకంగా లీడ్ అనే కార్యక్రమాన్ని తీసుకొని విద్యార్థుల్లో నేటి సామాజిక పరిస్థితులకు అనుగుణంగా వారిని తీర్చిదిద్దడానికి నూతన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.

2025 - 26 గాను ప్రస్తుతం అడ్మిషన్స్ జరుగుతున్నవి విద్యార్థులు పాఠశాల యాజమాన్యం ఈ ఘన విజయాన్ని బాణాసంచా కాల్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు



## విలువలతో కూడిన విద్యను అందిస్తున్నాం.. కాబట్టే మంచి ఫలితాలు: చైర్మన్


కడారి చంద్రశేఖర్ రెడ్డి

**సరూర్‌నగర్–నవభూమిప్రతినిధి:** పాఠశాల ఫౌండర్ చైర్మన్ కడారి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలకు తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ఉత్తమమైన 594 మార్కులు సాధించిన కుమారి శ్రీజా రెడ్డికి అదే స్థాయిలో ఉన్నతమైన మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు వారి తల్లిదండ్రులకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేశారు. గత 25 సంవత్సరముల నుండి లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ సరూర్ నగర్ కర్మన్ ఘాట్ బ్రాంచిలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మానవతా విలువలు కలిగినటువంటి విద్యను బోధిస్తూ, సమాజంలో ఉన్నతమైన పౌరులుగా తీర్చిదిద్దడానికి వారి బంగారు భవిష్యత్తుకు చక్కటి మార్గాన్ని సూచించడానికి టెక్నాలజీకి అనుగుణంగా ఉత్తమమైన శిక్షణ అందిస్తూ వారి వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందిస్తూ విద్యార్థులను తీర్చిదిద్దడం జరుగుతుందని తెలియజేశారు.

### ఉత్తమ ఫలితాలు సాధించిన లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ సరూర్ నగర్,కర్మన్‌ఘాట్ బ్రాంచ్



### నర్సరీ నుండి పదవ తరగతి వరకు లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్‌లోనే చదివాను: శ్రీజా రెడ్డి

చిన్నారి శ్రీజ మాట్లాడుతూ ఈరోజు నాకు నా తల్లిదండ్రులు ఉన్నతమైన భావాలు కలిగినటువంటి పాఠశాలలో నర్సరీ నుండి పదో తరగతి వరకు చదివించినందుకు ఈ ఉత్తమమైనటు వంటి ఫలితం నాకు లభించిందని భవిష్యత్తుకు నా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించు కునేందుకు సహకరించిందని పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంటర్మీడియట్‌లో ఎంసెట్లో మంచి మార్కులు సాధించి సాఫ్ట్వేర్ ఉద్యోగాన్ని సాధించాలని తన ఆశయంగా భావిస్తున్నాను అని తెలిపారు


మేనేజింగ్ డైరెక్టర్ కడారి మాధవి

### స్టేట్ ర్యాంకుతో పాటు అందరి విద్యార్థులకు మంచి మార్కులు రావడం ఆనందదాయకం:ఎం.డి

మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి కడారి మాధవి మాట్లాడుతూ ఈ ఉన్నతమైన ఫలితాలు ఉద్దేశించి లోటస్ ల్యాప్ బడి తల్లి ఒడిలో ఉన్నంత విశ్వాసంతో ఉన్నతమైన విలువలు కలిగిన విద్యను అందిస్తున్నందుకు తల్లిదండ్రులు తమ సహాయ సహకారాలను పాఠశాలకు అందజేస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు పదో తరగతిలో రాష్ట్రస్థాయిలో తమ ఉనికిని చాటుకున్నందుకు ఎంతో హర్షించదగ్గ విషయంగా భావిస్తున్నానని మిగిలిన విద్యార్థులు అందరూ మంచి మార్కులు సాధించారని తెలియజేశారు.


చీఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి పద్మజా రెడ్డి(అకాడమిక్)

### ఉపాధ్యాయులు విద్యార్థులకు కృషి ఫలించింది తల్లిదండ్రులకు ప్రోత్సాహం వెలకట్టలేనిది

శ్రీమతి పద్మజా రెడ్డి చీఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (అకాడమిక్) మాట్లాడుతూ ఉన్నతమైన విలువలు కలిగిన పాఠశాలలో మంచి విద్యా విధానాన్ని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులతో ఒక ఉన్నతమైనటువంటి సాంకేతిక పరమైన విధానంతో ముందుకు వెళుతూ 2024- 25 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలో 3వ ర్యాంకు సాధించినందుకు ప్రత్యేకించి పిల్లలకు వారి తల్లిదండ్రులకు అంకితభావంతో విద్యను బోధించినటువంటి ఉపాధ్యాయులందరికీ కూడా అభినందనలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు